


—ప్రఫుల్లచంద్ర

"మహాజనులారా . . ."

బస్సు స్టాప్‌లో ఒక పెద్ద బండమీద నిలబడి ఉపన్యాసం మొదలు పెడుతున్న అతడు ఢిల్లీలో అందరికీ తెలుసు. బస్సు కోసం నిలుచున్న వారు ఎవరి ధోరణిలో వారు ఉన్నా, ఒక చెవి ఇటు పారేసి అతని ఉపన్యాసం వింటు న్నారు. "మహాజనులారా!సత్యమే జయం. ఆకలి వేయడం ఎంత సహజమో, నిజం చెప్పడంకూడా అంతే సహజం. కాని, మనిషి స్వార్థం కోసం అబద్ధం చెబుతూ వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాడు . . ." ఇలా సాగిపోతూంది అతని ఉపన్యాసం.

అందుకే అందరూ అతనిని 'రాజా హరిశ్చంద్ర' అని పిలుస్తూ ఉంటారు. రోడ్డు మీద దొరికే ప్రతి పేపరు ముక్కా జేబుల్లో దాచుకుని, తీరిక చిక్కి నప్పుడల్లా చదివిన వాటినే మళ్ళీ మళ్ళీ చదువుతుంటూ ఉంటాడు. ఎక్కడ నలుగురు కనబడితే అక్కడ ఉపన్యాసం మొదలుపెడతాడు.

మాసిన దుస్తులూ, రేగిన జుత్తూ, శుష్కించిన అవయవాలూ—అతడు పిచ్చి స్థిమితం లేని పెద్దింటి బిడ్డలా కనిపి స్తాడు. పస్తు పడుకుంటాడు కాని, అడుక్కోడు. ఎవరైనా చిరు తిండి బండారాలు కొనుక్కుని, వాస్తు అతనికి పెడితే తింటాడు. అ తే.

* * *

ధనవంతుల బిడ్డలకు చదువు అబ్బదనీ, వారు అందంగా అలంకరించు కొని జులాయిగా తిరుగుతూ కాలక్షేపం చేస్తూ చదువుకు ఎగనామం పెడతారనీ ఎవరి అభిప్రాయం అయినా అయితే, విద్యాసాగర్‌ను చూచిన తక్షణం వారా అభిప్రాయాన్ని మార్చుకోవాలి.

విద్యాసాగర్ పుట్టక ముందే లక్ష్మి తె అతనిని వరించింది. పుట్టిన తరవాత అందం, పెరుగుతూ ఉండగా ఆకర్షణ అతనిని ఆశ్రయించాయి. సరస్వతి అతనికి ఎమ్. ఎస్‌సి. డిగ్రీ ఇప్పించగానే, అదృష్ట దేవత అతనికి ఢిల్లీ లోని జాతీయ పరిశోధనా సంస్థలో మంచి ఉద్యోగం ఇప్పించింది. ఇలా ఉద్యోగం దొరకగానే అలా వివాహం అయింది అతనికి.

సంస్థలో తనకు కేటాయించిన ఎ. సి. గదిలో కూర్చున్న విద్య మనసు ఊయల ఊగుతూంది. ఉప్పొంగి పోతూంది. అందుకు కారణం లేకపోలేదు. ఆత డీ మధ్యనే ఒక అద్భుతమైన ఒక మందును కనిపెట్టాడు. అయితే,దానిని ప్రపంచానికి బహిర్గతం చేసే లోగా చిన్న చిన్న లోపాలు కొన్ని సవరించవలసి ఉంది. దాని బాగోగుల గురించి అతి సన్నిహితులతో చర్చించవలసి ఉంది. తరవాత భారత ప్రభుత్వం అనుమతి కోరవలసి ఉంది.

ఓహో! అప్పుడు... నోబెల్ బహుమతి తనదే!

ఎర్రలైటు వెలిగింది. ఎవరో తన కోసం వచ్చారన్న మాట.

లోనికి పంపమని విద్య ఒక మీట నొక్కగానే, వచ్చిన వ్యక్తిని చూచి నిర్ఘాంతపోయాడు.

అతడు. . .

సత్య!. . . నిజమా? !

"ఒరేయ్! మిత్రా! ?" అంటూ ఒక్క ఉదుటున లేచి సత్యాన్ని కౌగిలించు కున్నాడు విద్య.

విజాతి ధ్రువాలు ఆకర్షించుకుంటా యని చెప్పడానికి విద్య, సత్యాల స్నేహం ఒక ఉదాహరణగా చూపవచ్చు. సత్యం పేదవాడు. చదువంటే శ్రద్ధ లేనివాడు. అప్పూ సప్పూ చేసి తండ్రి అతనిని పట్టణంలో చదివిస్తూంటే, విధి వాళ్ళను ఒకే హాస్టలు గదిలో పడేసింది.

చదువుకొమ్మని విద్య సత్యాన్ని ఎప్పుడూ మందలిస్తూ ఉండేవాడు.

"ఆ తరా కష్టపడి చదవడానికి ఇందులో ఏముందిరా? నువ్వు చదువుతూ ఉంటే నేను వింటూ ఉంటాను" అంటూ మంచంమీద దొర్లుతూ ఉండేవాడు సత్యం. ఇలా కాదని అతని పక్క కూర్చుని చదివి, వివరించి చెప్పేవాడు విద్య. ఊహాలోకంలో మునిగిపోయేవాడు సత్యం. పాఠం తల కెక్కుతూంది కదా అని సంతోషిస్తూ, "ఏమిట్రా, అంతలా ఆలోచిస్తున్నావు?" అని అడిగితే— "పాపం! నాన్నగారు ఒంటరిగా పొలంలో ఎంత కష్టపడుతున్నారో!" అనేవాడు సత్యం.

మనీ ఆర్డరు రావడం ఆలస్యం అయి, చేతిలో డబ్బు లేకపోతే పస్తు పడుకునే వాడు కాని, అప్పు చేసేవాడు కాదు సత్యం. "నన్ను అడగకూడదా?" అని విద్య విసుక్కునే వాడు. "ఒక రోజు తినకపోతే చచ్చిపోము లేరా. స్నేహాన్ని డబ్బుతో ఖర్చు చేయకూడదు" అనేవాడు సత్యం.

"కొరకరాని కొయ్య!" అని పళ్ళు పటపట లాడించేవాడు విద్య.

ఇద్దరూ తరుచుగా, ఒక్కోసారి అతి తీవ్రంగా వాదించుకునే వారు. చదువు పూర్తి అయిన తరవాత ఏం చేయాలి అన్న విషయం మీద వాదన పెరిగిపోతూ ఉండేది.

"గొప్ప శాస్త్రవేత్తనై, కొత్త విషయాలు కనిపెట్టి దేశాన్ని ముందుకు తీసుకుపోతా" అనేవాడు విద్య. "మరో రెండు బాంబులు కనిపెట్టి, ప్రపంచాన్ని నాశనం చెయ్యి" అనేవాడు సత్యం. అంతతో ఊరుకోక— "మీ శాస్త్రవేత్తల వల్లనే ప్రపంచం ఇలా తగలబడుతూంది. మీ రేం కనిపెట్టక్కర్లేదు. హాయిగా భోజనం చేసి నిద్రపోండి. ప్రపంచాన్ని రక్షించినవా ళ్ళవుతారు" అనేవాడు.

"మరి నువ్వేం చేస్తావట?" అని కసిగా అడిగేవాడు విద్య.

"మీరు మెక్కడానికి సరిపడే పంటలు పండిస్తాను" అనేవాడు సత్యం, తడుముకో కుండా.

రోగ్! ఎప్పుడూ అంతే. కావాలని వాదన పెంచి, మొండిగా వాదిస్తాడు. ఏమైనా తను నమ్మిన దాన్ని గురించి వాదిస్తాడు. సత్యం అలా కాదు. వాదన కోసం వాదిస్తాడు. అసత్యాలు ఎన్ని సత్యాల్లా నిరూపించ పూనుకుంటాడు. అలా టప్పుడు అతని ముఖంలో చిరు నవ్వు వెలిగిపోతూ ఉంటుంది. ఆ చిరునవ్వు ఎదుటివారిని ఛాలెంజ్ చేస్తున్నట్టు "నా కోట నిజం చెప్పించు" అని కవ్విస్తున్నట్టు ఉంటుంది. ఒక్కసారి అయినా, అతని ముఖం వాడిపోయేట్టు గట్టిగా వాదించా లని ఎన్నో సార్లు ప్రయత్నించి ఓడి పోయాడు విద్య. ఓడిపోతున్నకొద్దీ ఉక్రోషం పెరిగి పోయేది. అయినా, ఆ మాట ఒక గంట మాత్రమే. ఎవ్వి ఏం జరగనట్టు ఇద్దరూ కలిసి పోయేవారు. చూచేవారికి వీరి వాదాలూ, మైత్రి మహా చిత్రంగా కనిపి చేవి.

ఒక్కోసారి విషయం రాబోయే భార్యల మీదకు మళ్ళేది. "కట్నం తీసుకోవడం మహా నేరం" అనేవాడు విద్య. "కట్నం కోసం పీడించడం తప్పే. కాని, ఉన్నవాడు కట్నం ఇస్తానని ముందుకు వస్తే వద్దని పోనివ్వడం ఎందుకు?" అనేవాడు సత్యం.

"ఆమాత్రం అవకాశం ఇస్తే ఆ దబా కట్నం తెచ్చే పిల్ల కోసమే ఎగబడతారు. బీద అమ్మాయిల గతి అధోగతే!"

"వియ్యానికీ, కయ్యానికీ సమ ఉజ్జీ కావాలి. బీదవారు గొప్ప ధనవంతుల కోసం ఎగబడి కట్నం రేటు పెంచేస్తున్నారు. బీదలు బీదల్ని చేసుకుంటే కట్నాల బెడద కొంత తగ్గుతుంది" అనేవాడు చిరునవ్వు చిందిస్తూ సత్యం.

"అయితే, నీవు బీదదాన్నే చేసు కుంటావా?" ఛాలెంజ్ చేసేవాడు విద్య.

"నన్ను వెదుక్కుంటూ లక్షాధికారులు రాకపోతే. . ."

"ఈ ముఖం చూసి ఏ లక్షాధికారీ ముందుకు రాడు. వచ్చినా నీ అభిప్రాయాలు వింటే పారిపోతాడు." కసిగా అనేవాడు విద్య.

"అలా అనకు. ప్రాణ స్నేహితుణ్ణి కదా అని నువ్వే ఓ ధనలక్ష్మిని తీసుకు వచ్చి నా ముందు పడేస్తావేమో?"

"నేను చస్తే అలా చేయను."

"అయితే, నాకు జ్యేష్ఠాదేవే గతి!"

అంతే. ఇద్దరూ నవ్వుకునే వారు.

సత్యం బి. ఎస్‌సి. తో చదువు ఆపి వేయడం వల్ల ఇద్దరూ విడిపోయారు. ఇద్దరి పెళ్ళిళ్ళూ కొద్ది రోజుల తేడాతో జరిగిపోయాయి. ఒకరి పెళ్ళికి ఒకరు వెళ్ళలేకపోయారు.

కట్నం లేదన్న మాటే కాని, విద్య భార్య కారు, ఫ్రిజ్ లాంటి లక్ష రూపా యల విలువ చేసే కానుకలు తీసుకు వచ్చింది, తన అంతస్తుకు తగినట్టు.

ఎదుటి వారి మనసు నొప్పించ కుండా తన పంతం నెగ్గించుకునే గడుసు వాడు సత్యం. తండ్రికి ఇష్టం లేకపోయినా, వ్యవసాయంలో దిగాడు— "నీకు కొత్త సాయం చేయనివ్వు, నాన్నా" అంటూ. ఆయన ఇంకేమీ అనలేక పోయాడు. కొత్త చదువూ, అంతకు మించిన సంస్కారమూ కల తనకు నచ్చిన నిరు పేద పిల్లను పెళ్ళి ఖర్చులు ఎదురిచ్చి చేసు కున్నాడు.

పెళ్ళిళ్ళు అయిన కొంత కాలం వరకు విద్య, సత్యాల మధ్య ఉత్తరాలు నడి చాయి. "పట్టభద్రుడివి. పల్లెటూళ్ళో ఏం చేస్తావు? ఢిల్లీ వచ్చెయ్. ఏదో ఉద్యోగం ఇప్పిస్తాను" అని వ్రాసేవాడు విద్య. "నిజంగా ఉద్యోగం అవసరం ఉన్న ఎవరికైనా ఆ ఉద్యోగం ఇప్పించు. ధన్యవాదాలు" అని వ్రాసేవాడు సత్యం.

విద్య తన పరిశోధనల లోనూ, సత్యం వ్యవసాయం పనుల్లోనూ పూర్తిగా



మందబుద్ధి గల పిల్లలు లేక అల్పబుద్ధి గల కుటుంబంలో తండ్రివైపే కాకుండా, తల్లి వైపు కూడాను ఈ లక్షణములు గల వాళ్ళు వుండివుండాలి.

# 'హెల్త్ క్విజ్'


NO. 24

A Glucovita గ్లూకోజ్ ఫీచర్

ప్రసవానికి పూర్వమే పుట్టబోయే బిడ్డ అబ్బాయో, అమ్మాయో - నిర్ణయించడం ఇప్పుడు సాధ్యమవుతున్నది




RANG REKHA FEATURES PVT LTD, 1977







డా: సి.ఆర్. ప్రభు

మాకు చేరిన మొదటి సరియైన జవాబులు గల 10 ఎంట్రీలకు 100 గ్రాముల 'గ్లూకోవిటా గ్లూకోజ్' ప్యాకెట్లు పారితోషకముగా పంపబడును.

దక్షిణ భారతంలో మేనరికపు వివాహాలు సాధారణమే. వీరికి పుట్టిన బిడ్డలకు ప్రక్కన పేర్కొన బడిన లక్షణాలు, వంశపారం పర్యంగా రావటానికి ఆస్కారం ఎక్కువ.

ఇందులో పేర్కొనబడిన మూడు విషయాలలో ఒకటి తప్పు కావచ్చు. తప్పయినచో సరియైన జవాబు వ్రాసి ఈ కూపన్‌ని పూర్తి చేసి, ఈరోజే క్రింది అడ్రసుకు పంపండి.

అన్నీ కరెక్ట్/స్టేట్‌మెంట్ A / B / C * తప్పు.
సరియైన జవాబు జతపరచబడినది. AP/24
* తప్పయినది కొట్టివేయండి.

Health Quiz/హెల్త్‌క్విజ్
Post Box No. 7004
Bombay-400 028.

పూర్తి పేరు ..............................

చిరునామా ..............................

హెల్త్ క్విజ్ నంబరు 24 లో ప్రశ్నలకు జవాబులు హెల్త్ క్విజ్ నంబరు 26 తో పాటు ప్రచురించగలము.

---

"చూశావా, నేను చెప్పిన చిన్న విజాన్నే నువ్వు భరించలేకపోతున్నావ్? ఓ బడుగు ఉద్యోగి నీ మందు మింగి, తన ఆఫీసరు ఒక శుద్ధ శుంఠ అని ఒక కల్తీ లేని విజం చెప్పాడనుకో. ఆ ఆఫీసరు భరించగలడా? ఒక ఇల్లాలు ..."

"బాబూ! బుద్ధి వచ్చింది. లెంపలు వేసుకుంటాను. ఇక ఆపు." విసుగ్గా అన్నాడు విద్య.

"సరే. ఆపేస్తాను కాని, నీ మందుని ఎలా ప్రయోగించాలి?"

"ఏముంది? ఆహారంలో కాని, కాఫీ, టీ లలో కాని కలపవచ్చు."

"చూసి చూసి, అలా మందు కలిపిన ఆహారం ఎవరు తింటారు?"

"ఎవరూ చూడకుండానే మందు కలపవచ్చు."

"అంటే, దొంగతనంగా అన్నమాట!" ఇబ్బందిగా కదిలాడు విద్య.

"చూశావా, నిజం చెప్పించడానికి నువ్వు మోసాన్ని ఆశ్రయిస్తున్నావు!" అని నవ్వేశాడు సత్యం.

ఇక సంభాషణ పొడిగించడం వల్ల ప్రయోజనం లేదని గ్రహించాడు విద్య.

•  •  •

బెల్ నొక్కిన అయిదు నిమిషాలకు తలుపు తెరిచింది మైథిలి. భర్త అంత పెందరాళే, అదీ ఒక అతిథితో వచ్చినందుకు ఆశ్చర్య పోయిం దామె.

"మీ కోసం అరుణబాబు ఇప్పుడే వచ్చి డ్రాయింగ్ రూమ్‌లో ఎదురు చూస్తున్నారు" అని లోపలకు వెళ్ళి పోయిం దామె. అప్పటికే అరుణబాబు బయటికి వచ్చాడు. విద్య—"సారీ!" చెప్పి సత్యాన్ని అతనికి పరిచయం చేశాడు.

"నేను వచ్చిన పని అంత ముఖ్యం కాదనుకోండి. అయినా, మీరు అతిథితో ఉన్నారు. మరో సారి వస్తాను" అని సెలవు తీసుకుని వెళ్ళిపోయాడు అరుణ్.

కళాత్మకంగా తీర్చి దిద్దిన తన ఇల్లంతా సగర్వంగా సత్యానికి చూపి, గార్డెన్‌కు దారి తీశాడు విద్య. అక్కడ చక్కగా అమర్చిన కుర్చీలు, టీపాయ్, ట్రాన్సిస్టర్ ఉన్నాయి. వాళ్ళు సుఖాసీనులు కాగానే ఓవల్టీన్ తీసుకు వచ్చింది మైథిలి. వచ్చిన అతిథి తెలుగు వాడు కావడంవల్ల మరింత సంతోషించిం దామె. తనూ ఓ కుర్చీలో కూర్చుంటూ కరువు తీరా తెలుగులో మాట్లాడింది. ఆంధ్ర దేశం గురించి గుచ్చి గుచ్చి అడిగింది. తను పుట్టిన ఊరు, మెట్టిన ఊరు విశేషా లడిగింది. అన్నీ ఓపికగా చెప్పి, "సిగరెట్లు కాల్చడం మొదలు పెట్టావా, విద్యా?" అని హఠాత్తుగా అడిగాడు సత్యం.

"అబ్బే! అందుకునూడా తీరిక చిక్కడం లేదోయ్" అన్నాడు విద్య, నవ్వుతూ గొప్పగా. సత్యం మైథిలి వైపు సాలోచనగా చూశాడు. ఆమె తల వంచుకుంది.

సత్యం వచ్చి అరగంట కాలేదు. అప్పుడే ఆ ఇంటి పరిస్థితిని పసి కట్టేశాడు.

భార్యా భర్తల మధ్య సాధారణంగా ఉండే సరసాలూ ఉండవు. తను వచ్చాడు కాబట్టి వాళ్ళు అపాత్రం అయినా మాటాడుకుంటున్నారు. అతడు తొమ్మిదింటికి వెళ్ళి ఏ అర్ధ రాత్రికో ఇంటికి వస్తాడు. ఆమె యంత్రంలా అతనికి అన్నీ అమర్చి పెడుతుంది. నవ్వు మరిచి పోయింది. మాటా మరిచి పోయేదే. కాని, ఇరుగూపొరుగూ ఉన్నారు. షాపింగూ, బజారూ తనే చూసుకోవాలి కాబట్టి మరిచిపోలేదు. అయితే, తెలుగు మాట్లాడి

కొన్ని సంవత్సరాలైంది. ఇన్ని విషయాలూ ఆకళింపు చేసుకున్న సత్యం వెంటనే పరిస్థితిని తన చేతుల్లోకి తీసుకున్నాడు. అతడు మంచి మాటకారి. ఛెణుకులు విసరుతూ, నవ్వుతూ, నవ్విస్తూ అతడు కబుర్లు చెబుతూంటే మైథిలికి ఎప్పుడో తప్పిపోయిన ఆత్మబంధువు హఠాత్తుగా ప్రత్యక్షమైనట్టుంది.

ఉత్సాహం అంటురోగం లాంటిది. అది సత్యం నుండి ఆమెకు సోకింది. నవ్వడం మరిచిపోయిన ఆమె, హఠాత్తుగా జ్ఞాపకం వచ్చినట్టు, పాత బాకీ తీరిపోయేట్టు తుళ్ళి తుళ్ళి నవ్వింది సత్యం మాటలకూ, చేష్టలకూ. ఆమె ఉత్సాహం విద్య హృదయంలో దీపం వెలిగించింది. ముప్పైకే ముసలివాడైపోయిన అతని ముఖంలో జీవకళ తొణికిసలాడింది. నిజానికి ఆ ఇంటికే కళ వచ్చింది!

"చెల్లెమ్మా! మీ ఊళ్ళో మంచి భోజనం హోటలు పేరు చెప్పు?" హఠాత్తుగా అడిగాడు సత్యం.

"ఎందుకు?"

"మరి నువ్వేమో వంట ప్రయత్నం చేయటం లేదు. నా కేమో ఆకలి!"

"భలే వాడివే, అన్నయ్యా, చిటికలో వండేస్తాను" అంటూ లేచిం దామె.

"మీ నాజాకు వంటలు నాకు సరిపడవు, తల్లీ! ఈ పూట నేనే వండుతాను కాని, నువ్వు సాయం చెయ్యి" అంటూ సత్యంకూడా లేచాడు.

"నాకు తెలుగు వంట చేత కాదని అనుమానిస్తున్నావు కాబోలు! వారిని అడుగు—నే నెంత బాగా వండుతానో!" అన్న దామె.

"సరిపోయింది. వాడికి అసలే రుచీ పచీ తెలియదు. ఓసారి హాస్టల్లో మజ్జిగ అనుకుని సగ్గుబియ్యం పాయసం అన్నంలో కలుపుకుని తినేసిన ఘనుడు వాడు." గొల్లున నవ్వేసిం దామె. ఉలికిపడ్డాడు విద్య.

లుంగీ కట్టుకుని వంట గదిలోకి సిద్ధం అయిన సత్యాన్ని చూచి, "ఏమిటి, నిజంగానే! ?" అని ఆశ్చర్యంగా అడిగింది మైథిలి.

"నలుడూ, భీముడూ మా వాళ్ళే, చెల్లెమ్మా! ఓసారి నా వంట రుచి చూడు" అంటూ ఆమె చేతి లోని పాత్రలు లాక్కున్నాడు సత్యం. ఈ లోగా విద్యకూడా కుర్చీ తెచ్చుకుని వంట గది లోకి వచ్చేశాడు.

ఒక వైపు కబుర్లు చెబుతూ, నవ్వుతూ, నవ్విస్తూ వంట పూర్తి చేశాడు సత్యం. అర గంటలో అరమరికలు లేని ఆత్మీయుడైపోయిన ఆ విచిత్ర వ్యక్తి వైపు చూస్తూ ఉండిపోయింది మైథిలి. ఆమె మదిలో ఏ ఆలోచనలు మెదిలాయో కాని—"మా ఇంట్లోకూడా నువ్వు ఇలానే అల్లరి చేస్తూ ఉంటావా, అన్నయ్యా?" అని అడిగింది.

"నవ్వడం, నవ్వించడం—అదే నా జీవితం" అన్నాడు సత్యం.

"అప్పుడప్పుడు నన్ను ఏడిపించడం కూడా" అని మధ్య దూరాడు విద్య.

"వదిన అదృష్టవంతురాలు, అన్నయ్యా!"

ఆ కంఠంలో ప్రతిధ్వనించిన బాధ ఒక క్షణం సత్యాన్ని విచలితుణ్ణి చేసింది.

● ● ●

భోజనాల ముందు— "నాకు అత్యంత ఆత్మీయుడైన, ఈ దౌర్భాగ్యుడైన శాస్త్రజ్ఞుని పెళ్ళికి నేను రాలేకపోయాను, చెల్లెమ్మా! అందుకే ఇప్పుడు తెచ్చాను పెళ్ళికానుక. కట్టుకో. కట్టుకుని మాకు వడ్డించు" అంటూ ఒక పట్టు చీర ఆమె చేతిలో పెట్టాడు సత్యం.

ఆ చీర చూసి అవాక్కు అయింది మైథిలి!

"మా ఊళ్ళో పట్టు చీరలు నేస్తారు—తెలుసా, చెల్లెమ్మా? నా డిజైనుతో దీన్ని నేయించాను" అన్నాడు సత్యం గొప్పగా.

"ఆ నోటితోనే నేనే స్వయంగా నేశాను అనేయ్" అన్నాడు విద్య నవ్వుతూ.

"నేను అబద్ధం చెప్పినా నిజం కక్కించే ఘనుడివి నువ్వున్నావుగా!" అన్నాడు సత్యం, హేళనగా.

స్నానం చేసి, చీర కట్టుకుని, సూర్య బింబంలా పెద్ద బొట్టు పెట్టుకుని, పాపిట కాస్త సింధూరం అద్దుకుని వచ్చిన ఆమెను చూచి, 'నా భార్యలో ఇంత అందం ఉన్నదా!' అని ఆశ్చర్యపోయాడు విద్య.

ఆమె వచ్చి సత్యం ఎదుట నిలిచింది. కళ్ళు చెమ్మగిల్లగా, వంగి అతని పాదాలకు నమస్కరించి, "ఆశీర్వదించు, అన్నయ్యా" అంది. ఆమెను లేవనెత్తి, "చెల్లెమ్మా! నీ భర్త లాంటి మహా మేధావులు మన దేశానికి ఎంతయినా అవసరం, అమ్మా! అయితే, వీళ్ళతో వచ్చే చిక్కు ఏమంటే, వీళ్ళు సంసారాన్నీ, ఇంటినీ అలక్ష్యం చేస్తారు. భార్యా బిడ్డల కోర్కెలు పట్టించుకోరు. అహర్నిశలూ అన్వేషణలో ఉంటారు. ఒక మేధావి భార్యగా నీ బాధ్యత ఎంతైనా ఉందమ్మా. కలతలు రాకుండా, కోప తాపాలు రగలకుండా, అసహనం, అసంతృప్తి విజృంభించకుండా నిభాయించుకుని వస్తూ, ప్రతి స్త్రీ కోరుకునే సర్వ సౌఖ్యాలనూ నువ్వు త్యాగం చేయవలసి ఉందమ్మా. నీ కోసం, నీ భర్త కోసం కాదు; దేశం కోసం! భర్తను ఇంటి పరిధిలో ఇమడ్చడానికి ప్రయత్నించక, దేశ సౌభాగ్యం కోసం అతనిని అర్పణ చేయాలి. నిస్వార్థంగా దేశ సేవ చేసే అవకాశం నీ లాంటి వాళ్ళకే ఉందమ్మా!" అంటూ ఇంతవరకూ మృదు గంభీర స్వరంలో చెప్పిన సత్యం, స్వరంలో అనవసర కాఠిన్యం చూపుతూ—"నేను చెబుతున్నది నీ తల కెక్కకుతున్న దనుకుంటాను" అని మళ్ళీ సర్దుకుని, మృదువుగా—"నీ భర్తను కాపాడుకో, చెల్లెమ్మా! నీకు శుభం కలుగుతుంది!" అన్నాడు.

విద్య కన్నీళ్ళు తుడుచుకున్నాడు. మైథిలి ఆ ప్రయత్నమే చేయలేదు! సత్యం హెచ్చరించగా, ఆమె వడ్డించింది. పదార్థాలు చాలా బాగా ఉన్నాయని దంపతులు మెచ్చుకున్నారు.

కబుర్లూ కాకరకాయలతో రాత్రి 12 అయింది.

ఆ రాత్రి ఆ ఇంట్లో హాయిగా నిద్ర పోయింది ఇద్దరే!

● ● ●

మైథిలి లేచేసరికి ఏడు దాటింది. అప్పటికే సత్యం లేచి, పనులన్నీ పూర్తి చేసుకుని, కాఫీ కాచుకుంటున్నాడు. ఆలస్యంగా లేచినందుకు నొచ్చుకుంది మైథిలి.


"ఈ పల్లెటూరి బుద్ధొకటి వేకువనే లేచి పనులు ముగించి, కాఫీ తాగి పొలం వెళ్ళడం మహా దురలవాటు" అన్నాడు సత్యం నవ్వుతూ.

"రాత్రి సరిగా నిద్ర పట్టలేదు . . ." తల వంచుకుని నెమ్మదిగా అన్న దామె.

"నాకు తెలుసు."

విద్యకు బెడ్ కాఫీ అలవాటు. అతనిని లేపి కాఫీ ఇచ్చి, మిగిలినది ఫ్లాస్కులో పోసింది. స్నానాదికాలు ముగించి ఆమె టిఫిన్ చేసే ప్రయత్నంలో ఉండగా విద్య లేచి ముఖం కడుక్కున్నాడు.

ముగ్గురికీ టిఫిన్ ప్లేట్లలో పెట్టి, మంచినీళ్ళ కోసం ఆమె లోనికి వెళ్ళి వచ్చే లోగా తన ప్లేటు ఆమె స్థానంలో ఉంచి, ఆమెది తను లాక్కున్నాడు విద్య. గమనించినా, సత్యం ఊరుకున్నాడు. టిఫిన్ని తినడం పూర్తి అయాక తను



క్షణం ఊరికి బయలు దేరుతున్నట్టు చెప్పాడు సత్యం.

"అయ్యో! అప్పుడే వెళ్ళిపోవడం ఏమిటి? ఇంకో రెండు రోజులు ఉండు, అన్నయ్యా" అని మైథిలి బతిమాలు తున్నకొద్దీ [illegible] "వెళ్ళొస్తానమ్మా—[illegible]" అంటూ.

"ఇంకోసారి [illegible] రావాలి. అంతా కలిసి [illegible]" అంటూ మరీ మరీ ఒట్టు వేయించుకుంది, మైథిలి.

"తప్పక వస్తాం... అరే, అదేమిటే? ఒంట్లో బాగాలేదా?"

"ఏం లేదు. కడుపులో కాస్త వికారంగా ఉంది" అంటూ కాస్త మంచి నీళ్ళు తాగి, సర్దుకుని కూర్చుంది ఆమె.

"అశ్రద్ధ చేయకమ్మా. అసలే గర్భవతివి."

మైథిలి ఆశ్చర్యపోయింది. తను ఆ విషయం భర్తకుకూడా చెప్పలేదు. విద్య బోలెడు సంబర పడిపోయాడు. ఆ విషయం తనకు చెప్పనందుకు భార్యను తియ్యగా తిట్టాడు.

"ఒరే ఫూల్! నీకెలా తెలిసిందిరా?" అని సంబరంగా అడిగాడు స్నేహితుణ్ణి.

"కొన్ని నిజాలు నోటితోనే చెప్ప నక్కర లేదులే" అన్నాడు సత్యం.

"మైథిలీ! నేను ఎంతో అదృష్ట వంతుడనని తీరిక చిక్కినప్పుడల్లా గర్విస్తూ ఉంటాను. సత్యం లాంటి స్నేహితుడు, నీ లాంటి భార్య అందరికీ దొరకరు. మరి నీ ఉద్దేశం ఏమిటి?" అని అడిగాడు భార్యను, విద్య.

మైథిలి దృష్టి ఎక్కడో నిలిపి, గతాన్ని తవ్వుకుంటున్నట్టు ఆలోచిస్తూ నెమ్మదిగా చెప్పడం ప్రారంభించింది.

"పెళ్ళి అయిన కొత్తలో నా అంత అదృష్టవంతురాలు లేదని నేనూ మురిసి పోయాను. కానీ, క్రమంగా నాకు తెలిసి వచ్చింది— నా అంత దురదృష్టవంతు రాలు లేదని. జ్ఞాపకం తెచ్చుకోండి. రాత్రి పడక గదిలో—అదీ ఏ అర్ధరాత్రో నేను మంచి నిద్రలో ఉండగా తప్ప, రోజుకు కనీసం అయిదు నిమిషాల పాటు అయినా మనం కలిసి మాట్లాడు కున్నామా? ఒకే ఇంటిలో నివసిస్తున్నా, మనఇద్దరిమధ్య అధిగమించరాని అగాధాలు! మీ కెప్పుడూ మీ పరిశోధనలు తప్ప భార్య అక్కర్లేదు. ఆ పాటి దానికి ఎందుకు పెళ్ళి చేసుకున్నారని? సకాలానికి అన్నీ అమర్చి పెట్టే ఒక దాసీని ఉంచుకుంటే సరిపోయేది కదా! మన ఇద్దరి మధ్యా అసలు మాటలే లేకుండా ఎన్ని రోజులు గడిచి పోయాయో మీకు తెలుసా? . . ." ఆమె స్వరం క్రమంగా రుద్ధమైంది. కళ్ళు అశ్రుపూరితా లయాయి. ఆమె తన భార్యలా కాక కొత్త మైథిలిలా కనిపించింది విద్యకు.

"నేనూ ఉప్పూ,పులుసూ తింటున్నాను. నాకూ కోరిక లుంటాయి. మీకు కోరిక కలిగినప్పుడల్లా వెతుక్కుంటూ నా దగ్గరకు వచ్చేస్తారు. మరి నేను? నే నేం చేయాలి?... కాంక్షతో కాలిపోయాను. వేగిపోయాను. నా హృదయం మసి అయింది. శిథిలాల నుండి కొత్త ప్రపంచం పుట్టినట్టు నా లోనే కొత్త మైథిలి పుట్టింది. దానికి— ఈ సంఘం, కట్టుబాట్లు, నీతి నియమాలూ ఏవీ అక్కర్లేదు. అందుకే అరుణ్‌బాబుతో పరిచయం పెంచుకున్నాను. ఆ విషయం మీరు గ్రహించ లేదు. . . ఆ పరిచయం ఇంకాస్త ముందుకు వెళ్ళింది. 'తప్పు సుమా' అని నా హృదయం ఘోషించేది. దాని నోరు నొక్కి, శరీరానికి సుఖాన్ని ఇవ్వడానికి ప్రయత్నించే దాన్ని. కాని, ఆ సుఖం క్షణికమే. తరవాత హృదయం మెల్లగా నా గొంతు పిసికేది. శరీరానికీ, హృదయానికీ తీవ్ర సంఘర్షణ! మధ్య నేను నలిగి పోయేదాన్ని. కుమిలి పోయే దాన్ని. కాని, మీరు ఈ విషయమూ గమనించ లేదు. . . అన్నయ్య వస్తూనే నా లోని అగ్నిపర్వతాలను గుర్తిం చాడు. నన్నాయన ఎంత నేర్పుగా మంద లించాడో కూడా మీరు గ్రహించ లేదు. నాలో పెరుగుతున్నది 'బిడ్డ' కాదు, 'పాపం' అని ఆయన గ్రహించాడు. కాని, మీరు కాదు. ఆ పాపం నన్ను అను క్షణం దహించి వేస్తున్నది. అది నన్ను చావనీయదు, బతకనివ్వదు. . ."

"వెళ్ళమ్మా! ఆపు" అన్నాడు సత్యం, ఆందోళనగా.

ఏదో లోకం నుండి అప్పుడే దిగి వచ్చినట్టు విద్య కేసి చూసింది మైథిలి.

అతడు టేబుల్ మీద తల పెట్టు కుని ఘోరున ఏడుస్తున్నాడు!

• • •

"మహాజనులారా! నిజం చెప్పడం వల్ల చాలా బాధ లున్నాయని అనుకుంటా రంతా. కానీ, గోరంత బాధ ఉన్నా, నిజం చెప్పడం వల్ల కొండంత హాయి ఉంది. నిజం చెప్పడం వల్ల నేనూ దెబ్బతిన్న వాడినే. అయినా, నేను నిజమే చెబుతాను. నిజం చెప్పేవాళ్ళంటే గౌరవిస్తాను. నా భార్య పరాయి పురుషుడితో కులికినా, ఆమె నిజం చెప్పగానే ఉదారంగా క్షమించ చేశాను. కానీ, ఫూల్ క్రీచర్! నా సౌదార్యాన్ని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంది. మహాజనులారా! నేను నిజం చెప్పించే మందుని కనిపెట్టాను. మా డైరెక్టర్ ఒక రోగ్. నా మందుని నా మీదనే ప్రయోగించాడు. అప్పుడు నేనునిజంచెప్పాను'నువ్వొక రోగ్‌వి. నన్ను [illegible]' అని. అతడు నన్ను భరించలేక నా ఉద్యోగం పీకేశాడు. . . అయినా, నా కేం తక్కువ? దర్జాగా రాజులా ఉన్నాను. స్వర్గంలో రాజా హరిశ్చంద్ర పక్కనే కూర్చుంటాను. కాబట్టి, మహాజనులారా. . ."

## భారతీయ శాస్త్రజ్ఞుని అద్భుత ప్రజ్ఞ

జాతీయ పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ మహాత్మా అద్భుత సృష్టి. నిజాన్ని [illegible] చెప్పించే మందు.

ఈ వార్త దిన పత్రికలో చదివిన సత్యం, "ఛీ! [illegible] ఛీ, వెళ్దాం . . పాపం, విద్య!" అంటూ కంగారుగా లేచాడు. ❋

